మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

యూపీఐ @ 5 లక్షలు

దవాఖానలు, విద్యాసంస్థలకు చెల్లింపుల పరిమితి పెంపు

› 9

వడ్డీ రేట్లు తగ్గించం

రెపోరేటు యథాతథం

ద్రవ్యోల్బణం అదుపే మా ప్రాధాన్యం

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

› 9

శనివారం SATURDAY 9.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 164 ‖ వెల (Price) రూ.6.50

ద్వాదశి

శనివారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 5-42. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పూర్తి. నక్షత్రం: చిత్త ఉదయం 10-42 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: సాయంత్రం 4-35 నుంచి సాయంత్రం 6-16 వరకు. రాహుకాలం: ఉదయం 9-21 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-35 నుంచి ఉదయం 7-19 వరకు. అమృతకాలం: రాత్రి 2-37 నుంచి తెల్లవారుజామున 4-17 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కేసీఆర్‌కు సర్జరీ విజయవంతం

ఎర్రవల్లి నివాసంలో జారిపడిన కేసీఆర్

హుటాహుటిన హైదరాబాద్ తరలింపు

ఎడమ కాలి తుంటిలో ఫ్రాక్చర్ గుర్తింపు

దవాఖానకు భారీగా తరలివచ్చిన నేతలు

రికవరీకి 6-8 వారాల సమయం పట్టొచ్చు

కోలుకోవాలని ప్రధాని, పలువురి ఆకాంక్ష

అభిమానులు ఆందోళన చెందొద్దు: కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు శుక్రవారం తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఆయన ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి కాలు జారిపడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయనను సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు సీటీ స్కాన్ సహా అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సాయంత్రం కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని తెలిపారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, కూతురు కవిత, మనుమడు హిమాన్షు, ఎంపీ సంతోశ్ కుమార్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఎవరూ దవాఖానకు రావొద్దు: హరీశ్‌రావు

కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున దవాఖానకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఎవరూ దవాఖానకు రావొద్దని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. దవాఖాన వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కింద పడటంతో తుంటి ఎముక విరిగిందని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని చెప్పారు. ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు ఎవరూ దవాఖాన వద్దకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ › 2వ పేజీలో

మహిళలకు బస్సు ఉచితం

నేటినుంచే 'మహాలక్ష్మి' ఉచిత బస్సు స్కీం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా పథకం ప్రారంభం

పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

హైదరాబాద్‌లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపుకార్డులు ప్రామాణికం

మార్గదర్శకాలు వెల్లడించిన టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు శనివారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మహిళలకు ఉచిత ప్రయాణ పథకం 'మహాలక్ష్మి'ని సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని ప్రభుత్వం శుక్రవారం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అందుబాటులోకి వస్తుందని మార్గదర్శకాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. రాష్ట్రానికి చెందిన బాలికలు, విద్యార్థినులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. హైదరాబాద్‌లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తిస్తుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ మార్గదర్శకాలను శుక్రవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వివరించారు. ఉచిత బస్సు ప్రయాణ స్కీంను సీఎం రేవంత్ ప్రారంభిస్తారని, మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్, మహిళా › 2వ పేజీలో

మా బతుకుదెరువెట్ల?:ఆటో డ్రైవర్ల ఆందోళన › 2

రేవంత్ 'డీఎన్ఏ' వ్యాఖ్యలపై

నితీశ్ ఆగ్రహం

బీహార్ ప్రస్తావన బాధాకరం

ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టండి: బీహార్ సీఎం

'ఇండియా' స్పందించాలి:బీజేపీ

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన 'బీహార్ డీఎన్ఏ' వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో దుమారం రేపుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది బీహార్ డీఎన్ఏ అని, ఆయన పూర్వీకులు బీహార్ నుంచి వలస వచ్చారని, అందుకే రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను తిరస్కరించి తెలంగాణ డీఎన్ఏ ఉన్న తనను ఎన్నుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల క్రితం వ్యాఖ్యానించిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు బీహార్‌ను కించపరిచేలా ఉన్నాయని ఆ రాష్ట్ర నేతలు భగ్గుమంటున్నారు. తెలంగాణ › 3వ పేజీలో

ప్రజాదర్బార్ ప్రారంభం

తొలిరోజు అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

ఫిర్యాదుదారుల తాకిడి అదుపుచేసేందుకు ప్రజాభవన్ వద్ద బారికేడ్ల ఏర్పాటు

› 3

మహువాపై వేటు

లోక్‌సభ నుంచి తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ బహిష్కరణ

ఎథిక్స్ కమిటీ నివేదికకు లోక్‌సభ ఆమోదం

ప్రశ్నలకు నోటు కేసులో చర్యలు

వచ్చే 30 ఏండ్లు వెంటాడుతా: బీజేపీపై మొయిత్రా ఆగ్రహం

› 8

నాకూ మంత్రి పదవి కావాలి

ఇంట్లో ఇద్దరికి ఇస్తే తప్పేంటి?

పదవి వెతుక్కుంటూ వస్తుంది

మనసులో మాట బయటపెట్టిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి › 3

సివిల్స్ మెయిన్స్ ఫలితాలు విడుదల

2,884 మందికి అర్హత

తెలుగు రాష్ట్రాల నుంచి 100 మంది ఎంపిక

› 6



కొత్త అసెంబ్లీ కొలువు నేడే

ఉదయం 11 గంటలకు మూడో శాసనసభ ప్రారంభం

ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణం చేయనున్న అక్బరుద్దీన్ ఒవైసీ

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం

తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టనున్న 51 మంది

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ తొలి సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు శాసనసభ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సభలో సీనియర్ ఎమ్మెల్యే అయిన అక్బరుద్దీన్ ఒవైసీతో ఉదయం 8.30 గంటలకు స్పీకర్ ప్రొటెంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభమవుతుంది. ఆ వెంటనే శాసనసభ నియమావళిని అనుసరించి ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ ప్రమాణస్వీకారానికి హాజరు కావాలని కోరుతూ అసెంబ్లీ కార్యదర్శి లేఖలు రాశారు. మూడో శాసనసభ మొదటి సమావేశాన్ని పురస్కరించుకొని అసెంబ్లీకి రంగులు వేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాసనసభ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. సభ్యుల వాహన పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేల › 3వ పేజీలో

నేడు బీఆర్ఎస్ఎల్పీ

సమావేశం

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ అధ్యక్షతన భేటీ

8.30 గం.లకు సమావేశం

సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

గన్‌పార్క్ వద్ద నివాళులు అర్పించనున్న ఎమ్మెల్యేలు

› 2